క్లుప్తంగా

గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే ఆడుదాం ఆంధ్రా



మలికిపురంలో క్రీడాకారులకు బహుమతులు ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక

మలికిపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దోహదపడుతుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం మలికిపురంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలోనూ రాణించాలి



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

కొత్తపేట: నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్రలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా రాణించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆకాంక్షించారు. సోమవారం స్థానిక బాలుర హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో నియోజవర్గ స్థాయిలో వివిధ ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో పురుషులు, మహిళల విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో నియోజకవర్గం నుంచి పాల్గొంటారని ఎంఎస్‌డీఓ వైఎస్ఎస్ ఉషారాణి తెలిపారు. స్థానిక ఎంపీటీసీలు, పీఏసీఎస్ సభ్యులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

క్రీడారంగం అభివృద్ధికి సీఎం జగన్ కృషి

పి.గన్నవరం: క్రీడా రంగం అభివృద్ధికి సీఎం జగన్ విశేష కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే చిట్టిబాబు అన్నా రు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు సోమవారం ముగిశాయి. ఎంపీడీఓ ఎం.భారతి అధ్యక్షతన జరిగిన సభలో వారు మా ట్లాడారు. విజేతలకు బహుమతులు, షీల్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించిన టీంలు ఈనెల 31 నుంచి వచ్చే నెల 4 వరకూ అమలాపురంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయని క్రీడా పోటీల కోఆర్డినేటర్ కేవీ రమణ తెలిపారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, డీఎల్‌డీఓ ఎం.ప్రభాకరరావు, మండలపార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, హెచ్ఎం డీఎస్‌వీ ప్రసాద్, సర్పంచ్‌లు బొండాడ నాగమణి, వడలి కొండయ్య, నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, నూకపెయ్యి రాజేంద్ర ప్రసాద్, పెచ్చెట్టి రాంబాబు, కొక్కిరి రవి, దాసరి మౌనిక, పులపర్తి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

అధ్యాపకుడు రామారావు సేవలు ఎనలేనివి



ఆలమూరులో ఉద్యోగ విరమణ చేసిన రామారావును సత్కరిస్తున్న ప్రముఖులు

ఆలమూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుదీర్ఘకాలంగా చరిత్ర అధ్యాపకుడిగా పనిచేసిన కోటిపల్లి వెంకట రామారావు సేవలను ఎనలేనివని అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కొనియాడారు. కొత్తూరులోని ఎస్‌జేఆర్ కళ్యాణ మండపంలో అధ్యాపకుడు రామారావు ఉద్యోగ విరమణ సభ సోమవారం జరిగింది. పూర్వపు, ప్రస్తుత విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు హాజరై అధ్యాపకుడిగా రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఆలమూరు, రావులపాలెం ప్రభుత్వ కళాశాలల్లో 35 ఏళ్లు పనిచేసి ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం రామారావు దంపతులకు పూలమాలలు వేసి శాలువ కప్పి జ్ఞాపికను, నూతన వస్త్రాలు బహుకరించి ఘనంగా సత్కరించారు. అధ్యాపకుని రామారావును గుర్రపు రథంపై ఊరేగించిన తీరు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు
- పలు మండలాల్లో రెండో విడత జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభం



మామిడికుదురులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



అంబాజీపేటలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి, ఎమ్మెల్యే కొండేటి

మామిడికుదురు: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్మన్, పి.గన్నవరం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ విప్పర్తి వేణుగోపాగరావు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మామిడికుదురు ఎంపీపీ కార్యాలయం పరిధిలోని 10 గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.6.42 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకం పనులకు సోమవారం జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ప్రాథమిక అవసరాలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ వనజకుమారి, జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు, మండల ఎంపీటీసీలు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్, అడబాల తాతకాపు, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే నిరంతర కృషి

అంబాజీపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం శ్రమిస్తున్నారని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిధిలోని 13 గ్రామాల్లో రూ.11.33 కోట్లతో చేపట్టనున్న జల్‌జీవన్ మిషన్ పనులకు సోమవారం జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందజేస్తామన్నారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉభయగోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ పే రి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ దొమ్మేటి సత్యమోహన్, కొర్లపాటి కోటబాబు, ఉందుర్తి నాగబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పి.గన్నవరం: మారుమూల ప్రాంతాలకు సైతం రక్షిత మంచినీరు అందించేందుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్మన్, పార్టీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రూ.8.89 లక్షలతో మండలంలోని 17 గ్రామాల్లో నాలుగు వాటర్ ట్యాంకులు, మంచినీటి పైపులైన్ల విస్తరణ పనులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఎమ్మెల్యే చిట్టిబాబు ప్రారంభించారు. సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్‌లు తోలేటి బంగారునాయుడు, వడలి కొండయ్య, కొంబత్తుల ఏసుబాబు, దొమ్మేటి పార్వతి, శృంగవరపు లక్ష్మణరావు, నూకపెయ్యి ప్రసన్నకుమార్, తోరం వీవీ సత్యనారాయణ, యల్లమెల్లి కృష్ణవేణి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అయినవిల్లి: గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ రక్షిత తాగునీరు అందిచే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఉభయ గోదావరి జిల్లాల జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. సోమవారం అయినవిల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో రెండో దశ జల్‌జీవన్ మిషన్ పథకంలో రూ.7.20 కోట్లతో 14 గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న పైపులైన్, వాటర్ ట్యాంకు పనులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, అయినవిల్లిలంక సర్పంచ్ దాసరి శైలజ, వైఎస్సార్ సీపీ నాయకులు మట్టపర్తి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

జగన్ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి
- ఆత్రేయపురంలో రూ.1.18 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

ఆత్రేయపురం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి ప్రతి గ్రామంలో జరిగిందని, రోడ్లు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలు ఇలా ప్రతి విభాగంలో చేసిన అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం ఆత్రేయపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.50 లక్షలతో నిర్మించిన 64 రకాల టెస్టులు ఉచితంగా చేసే ల్యాబ్ , అదనపు సౌకర్యం భవనాన్ని ప్రారంభించారు. అలాగే అదే ప్రాంతంలో రూ.7 లక్షలతో నిర్మించిన ఆయుష్ ఆసుపత్రి భవనం, రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.17.5 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో 17 వేలపైనే ఇళ్ల పట్టాలు అందించామని, రూ.2800 కోట్లు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందించామని, రూ.650 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 2014లో 650 పైనే హామీలతో కూడిన మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేసిన వారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను సోమరులను చేస్తున్నారని మాట్లాడిన వారు మళ్లీ అదే మోసపూరిత హామీలతో ప్రజలను మరలా మోసం చేయడానికి వస్తున్నారని వారికి 2019లో చెప్పినట్లు మరలా బుద్ధి చెప్పి మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటు వేయ్యండి నా పొత్తు ప్రజలతోనే అని చెప్పే దమ్మున్న నాయకుడైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే పట్టం కట్టాలని జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ ముదునూరి రామరాజు, ఎంపీటీసీలు, చిలువూరి బాబిరాజు, సరెళ్ల ధనలక్ష్మి, ఎంపీడీఓ నాతిబుజ్జి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికల జోరు



నార్కెడ్‌మిల్లిలో పార్టీ చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని చూసి ఇతర పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు జోరందుకున్నాయి. ఆత్రేయపురం మండలం నార్కెడ్‌మిల్లిలో టీడీపీ నుంచి మరకా శివ, బుర్గ పోసిరాజు, ముత్యాల మణికంఠ, బాలం సాయిబాబా, బాలం సత్యనారాయణ, శ్రీను, తూము సాయి, సత్తిబాబు, దిడ్ల వినోద్, బీర రమేష్, వేదాల రవికిరణ్ తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పతకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడిలై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, ఎంపీటీసీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆశీస్సులతో మళ్లీ గెలుస్తాం : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

అక్కచెల్లెమ్మల ఆశీస్సులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై పుష్కలంగా ఉన్నాయని వారి ఆశీస్సులతో మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆత్రేయపురం మహరాజ ప్యాలెస్, పేరవరంలో ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాలు వద్ద నాలుగో విడత వైఎస్సార్ ఆసరా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న మాట ఇచ్చినట్లుగా మీ డ్వాక్రా రుణమాఫీ చేశారన్నారు. పింఛన్ రూ.3 వేలు చేసి అవ్వాతాతలకు అండగా నిలిచారన్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. నియోజకవర్గంలో సుమారు 17 వేల మందికి ఇళ్ల స్థలాలు అందించి ఆడపడుచుల కళ్లల్లో ఆనందం నింపి వారి ఆశీర్వాదం పొందామన్నారు. మన పిల్లలకు అమ్మఒడి, వసతి దీవెనతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చిన జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఖర్చులతో ఆడపడుచులకు విందు ఏర్పాటు చేసి, లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ ముదునూరి రామరాజు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు రాయి వెంకటేశ్వరరావు, కొల్లి శ్యామ్‌సన్, గారపాటి గంగారామ్‌చౌదరి, వైస్ ఎంపీపీ పెన్మెత్స బంగార్రాజు, ఎంపీడీఓ నాతిబుజ్జి తదితరులు పాల్గొన్నారు.



ఆత్రేయపురంలో ఆసరా కార్యక్రమంలో మహిళలకు కుక్కర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

వైద్య విభాగం కార్యదర్శుల నియామకం



కుడుపూడి రాంబాబు

మలికిపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మలికిపురం మండలం గూడపల్లి పల్లిపాలేనికి చెందిన కుడుపూడి రాంబాబు (పండు) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ యువజన విభాగం కార్యదర్శి పాటి శివకుమార్ సోమవారం తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం పని చేసి వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్ అయ్యేందుకు శాయశక్తులా పని చేస్తామన్నారు.

ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌బాబు



యు.ప్రసాద్‌బాబు

ఆలమూరు: వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మడికి గ్రామానికి చెందిన డాక్టర్ యు.ప్రసాద్‌బాబు నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి చురుకై న పాత్ర పోషిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతో ఆయన అంకిత భావంతో పనిచేశారు. దీంతో కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి సిఫారసు మేరకు సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో ప్రసాద్‌బాబును నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రజలకు పార్టీకి వారధిగా పనిచేస్తూ వైద్యపరంగా సేవలను అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, సర్పంచ్ యు.లక్ష్మీ మౌనిక, యు.సుందరం విజయం తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



నరేంద్రపురంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సీఐడీ సీఐ గోపాలకృష్ణ

పి.గన్నవరం: ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని రాజమహేంద్రవరం సీఐడీ సీఐలు ఇళ్ల గోపాలకృష్ణ, వి.శ్రీనివాసరావు అన్నారు. రాజమహేంద్రవరం సీఐడీ ప్రాంతీయ కార్యాలయం, పి.గన్నవరం పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో నరేంద్రపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పి.గన్నవరం ఎస్సై హరికోటి శాస్త్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐడీ, సీఐలు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయకూడదన్నారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్ట పరిహారం అందజేస్తారన్నారు. సీఐడీ విభాగంలోని పీసీఆర్ సెల్ ప్రత్యేకంగా ఈ కేసుల దర్యాప్తును పర్యవేక్షిస్తుందన్నారు. రావులపాలెం సీఐ ప్రశాంత్‌కుమార్, సీఐడీ ఎస్సై కె.శ్రీనివాస్, సర్పంచ్‌లు బీర వెంకమాంబ, కొంబత్తుల ఏసుబాబు, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మెల్లం మహలక్ష్మి ప్రసాద్, నాయకులు జల్లి శ్రీను, నేలపూడి దామోదర్, సత్యనారాయణ, కేదాసి చిన్న, తరపట్ల ప్రసాద్, కటికదల శ్రీను, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ఆధునిక సంప్రదాయ పద్ధతులను అలవర్చుకోవాలి



వానపల్లిలో రైతు సదస్సులో మాట్లాడుతున్న వక్తులు

కొత్తపేట: నేటి తరం యువకులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో పాటు రైతులు పాటించే సాంప్రదాయ పద్ధతులను తెలుసుకొని రెండు విధానాల్లో వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పలువురు వక్తలు సూచించారు. సోమవారం మండలంలోని వానపల్లిలో రైతు సదస్సును ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకట్రామన్నగూడెం వైఎస్సార్ విశ్వవిద్యాలయానికి చెందిన 20 మంది విద్యార్థులు గ్రామంలోని రైతులతో కలసి వ్యవసాయంపై వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను తయారు చేసి వ్యవసాయంలో తెగుళ్ల నివారణ, కీటకాల నుంచి పంటలను కాపాడుకోవటం, అధిక దిగుబడులు సాధించడం తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అసోసియేట్ డీన్ మాధవి, అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు చలపతిరావు, గోవర్ధనరావు, కిరీటి, హార్టీకల్చర్ ఆఫీసర్ కోటేశ్వరరావు తదితరులు హాజరై పలు అంశాలను వివరించారు. అనంతరం పలువురు రైతులను సన్మానించారు.

సేవా పురస్కార గ్రహీతలకు సన్మానం



ఆలమూరులో ఉత్తమ పురస్కార గ్రహీతలను ఘనంగా సత్కరిస్తున్న యూటీఎఫ్ నేతలు, ప్రజా ప్రతినిధులు

ఆలమూరు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న అధికారులకు సోమవారం సత్కారం జరిగింది. స్థానిక ఎంపీపీ కార్యాలయ ఆవరణలో మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలైన తహసీల్దార్ బీవీ శెట్టి, ఎంపీడీవో కె.జాన్‌లింకన్, ఎంఈవో పి.షాలెంరాజు, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబుకు శాలువ కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. అలాగే వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఉత్తమ పురస్కార గ్రహీతలకు వేర్వేరుగా ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని, యూటీఎఫ్ నేతలు కేవీఆర్ బాపూజీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ముమ్మిడివరం: స్కూటీపై వస్తున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఉప్పలగుప్తం మండలం మునిపల్లికి చెందిన దొనిపాటి సతీష్, ముమ్మిడివరానికి చెందిన కుంచే రాజేష్ సోమవారం భీమనపల్లి నుంచి స్కూటీపై ముమ్మిడివరం వైపు వస్తుండగా, అనాతవరం సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. రాజేష్‌కు తీవ్ర గాయాలు కాగా, సతీష్ గాయపడ్డాడు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. స్థానికుల సమాచారంతో క్షతగాత్రులను 108లో అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో చిన్నారి గల్లంతు



పల్లంకుర్రు పంట కాలువలో గాలిస్తున్న స్థానికులు

కాట్రేనికోన: స్నానానికి దిగిన ఏడేళ్ల పాప కుంచెనపల్లి సమీపంలో బొబ్బర్లంక-పల్లంకుర్రు ప్రధాన పంట కాలువలో గల్లంతైంది. సంచార జాతులకు చెందిన ఓ కుటుంబం కుంచెనపల్లి వద్ద ఏటిగట్టుపై గుడారం వేసుకుని నివసిస్తోంది. స్నానం చేసేందుకు సోమవారం పంట కాలువలోకి దిగిన పాప.. నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడాన్ని ఆమె కుటుంబ సభ్యులు గుర్తించారు. స్థానికుల సహకారంతో వారు గాలింపు చర్యలు చేపట్టారు. రెండు గంటల పాటు కాలువలో గాలించినా ఫలితం లేకపోయింది. ఆమె తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి, 10 మంది అరెస్టు

పి.గన్నవరం: మండలంలోని పోతవరంలో ఆదివారం రాత్రి పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసినట్టు ఎస్సై హరికోటి శాస్త్రి తెలిపారు. వీరి నుంచి రూ.24,180 స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సారా, మద్యం కేసుల్లో ముగ్గురి అరెస్టు

రాయవరం: సారా తరలిస్తున్న కొండ్రపు చిన్న అబ్బాయి అనే వ్యక్తిని మాచవరం గ్రామంలో అరెస్టు చేసినట్టు రాయవరం ఎస్సై జి.నరేష్ సోమవారం తెలిపారు.

అతడి వద్ద నుంచి 22 లీటర్ల సారా, రూ.2,080 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అలాగే పసలపూడిలో మద్యం బాటిల్ విక్రయిస్తున్న ఒక మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి ఎనిమిది మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. అలాగే మాచవరంలో 14 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని మరో మహిళను అరెస్టు చేసినట్టు చెప్పారు.

పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలి



పి.గన్నవరంలో ఎన్నికలకు సిద్ధం పోస్టర్లను విడుదల చేస్తున్న పార్టీ ఇన్‌చార్జి విప్పర్తి

పి.గన్నవరం: వైఎస్సార్ సీపీ శ్రేణులంతా ఒక కుటుంబంలా పనిచేసి వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని, తనను గెలిపించేందుకు కృషి చేయాలని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో విప్పర్తి మాట్లాడారు. పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మీలో ఒకరిగా తనను ఆదరించాలని అన్నారు. వచ్చేనెల 30న ఏలూరులో సీఎం జగన్ ఆధ్వర్యంలో జరగనున్న 'ఎన్నికలకు సిద్ధం' కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లి విజయవంతం చేయాలని విప్పర్తి అన్నారు. సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారునాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్ మద్దుల వరలక్ష్మి, అడ్డగళ్ల వెంకటసాయిరామ్, దొమ్మేటి వెంకట శివరామన్, పితాని నర్సింహరావు, యన్నాబత్తుల ఆనంద్, సాధనాల రమేష్, కుంపట్ల గోపి, పుచ్చకాయల నర్సింహమూర్తి, దాసరి కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనాలు చెల్లించాలి

ముత్యాల శ్రీనివాసరావు

మలికిపురం: ఉపాధి వేతన బకాయిలు కూలీల ఖాతాల్లో తక్షణమే జమచేయాలని ఉపాధి కూలీ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. వేతనం బకాయిల నిమిత్తం కేంద్రం నుంచి రూ.663.57 కోట్లు రాష్ట్రానికి విడుదలై పది రోజులైనా, ఇప్పటివరకు కూలీల ఖాతాల్లో జమ చేయకపోవడం తగదని సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రత్యామ్నా య ఉపాధి అవకాశాలు లేక కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే వేతన బకాయిలను చెల్లించి, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

ఆలమూరు: మండలంలోని మడికిలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన ప్రచార కార్యక్రమం జరిగింది. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడు శేఖర్‌బాబు ఆధ్వర్యంలో భక్తబృంద సభ్యులు ఆదికర్త శ్రీఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల బోధనలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆధ్యాత్మికతను అవగాహన కల్పించి దేవాలయాల్లో రహస్యాలను, హిందుత్వంలోని సంప్రదాయాలను, వేమన పద్యాల్లోని జ్ఞానాన్ని తెలియజేశారు. అనంతరం హిందూ మత గ్రంథాలను ప్రదర్శించి ప్రచార ఆవశ్యకతను వివరించారు. త్రైత సిద్ధాంత ప్రతినిధులు వేణుమాధురి, శోభారాణి, సంధ్యారాణి, లక్ష్మీనారాయణ, బీఎస్ఎన్ మూర్తి, లోహిత, జోష్, జస్వంత్, విజయ్, భరత్, జైరాం, జయ పాల్గొన్నారు.

జనసేన పార్టీకి రౌతు రాజీనామా



రావులపాలెం: జనసేన పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు డాక్టర్ రౌతు ఈశ్వరరావు (కాశి) తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయన జనసేన పార్టీలోకి వచ్చానన్నారు. కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు రావులపాలెం జనసేన జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీలో నిలబడ్డాను అన్నారు. అయితే అనివార్య కారణాలవల్ల పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దశల వారీగా రహదారుల అభివృద్ధి



టేకిశెట్టిపాలెంలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి: నియోజకవర్గంలో దశల వారీగా రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేసి, వాటిని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం టేకిశెట్టిపాలెంలో చెంచువారి గ్రూపులో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వాకర్స్ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గం



బోణం సత్య వరప్రసాద్

అమలాపురం టౌన్: అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్‌కు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికై ంది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా బోణం సత్య వరప్రసాద్, కార్యదర్శిగా వలవల వీఆర్ నాయుడు, కోశాధికారిగా పి.చినరామస్వామి, ఉపాధ్యక్షులుగా రంకిరెడ్డి కాశి, పిచ్చిక రవీంద్ర, గోటేటి గంగాధరరావు, నూకల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా కుడుపూడి త్రినాథరావు, అన్యం రాంబాబు, చింతలపూడి సత్తిబాబు, జాలీ వాకర్‌గా శ్రీఘాకోశపు రామకృష్ణ, బులెటిన్ కో-ఎడిటర్‌గా పుత్సా కృష్ణకామేశ్వర్, చైర్మన్ గ్రీటింగ్స్ ప్రతినిధిగా పీవీఆర్ నాయుడు, ముఖ్య సలహాదారుగా డాక్టర్ బి.రాఘవేంద్రరావు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం స్థానిక దుడ్డువారి అగ్రహారంలోని ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రమాణ స్వీకారం చేయనుంది.